అక్షర
# పల్లవి
19.02.2026 గురువారం, హైదరాబాద్ www.aksharapallavi.com

Follow:
/aksharapallavi



శివాజీ జయంతి ర్యాలీలకు పరిమీషన్ తప్పనిసరి

ర్యాలీలో డీజే లకు అనుమతి లేదు

జిల్లావ్యాప్తంగా అమలుల్లోకి 30 పోలీస్ యాక్ట్

ర్యాలీలలో భయభ్రాంతులకు గురి చేసేలా తల్వార్లను కత్తులను ప్రదర్శించొద్దు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

3




ధరణిపై విచారణలో కొత్త విషయాలు

తీగలాగితే డొంక కదిలినట్లుగా వ్యవహారం

రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజల భూముల విషయంలో రాజీ లేదు..

3



# విద్యార్థులకు ఫ్రాన్స్ రెడ్ కార్పెట్

## ఫ్రెంచ్ యూనివర్సిటీల్లో సులభ ప్రవేశాలు

- ఉచిత వీసా మంజూరుకు నిర్ణయం
- ముంబైలో అకడమిక్ హబ్ ఏర్పాటుకు సమ్మతం
- 2030 నాటికి విద్యార్థుల సంఖ్యకు 30 వేలకు పెంచేందుకు కేంద్రం నిర్ణయం.. ప్రస్తుతం చదువుతున్న వారు కేవలం 10 వేల మంది మాత్రమే
- ఇండియా-ఫ్రాన్స్ నడుమ కుదిరిన కీలక ఒప్పందాలు
- ఇప్పటికే రూ.3.25 లక్షల కోట్లతో ర ఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు
- భారత రక్షణ చరిత్రలోనే అతి పెద్ద డీల్

అక్షర పల్లవి బ్యూరో:

ఫ్రాన్స్ భారత విద్యార్థులకు రెడ్ కార్పెట్ తో స్వాగతం పలుకుతోంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ భారత పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి. మేక్రాన్, ప్రధాని మోదీ మధ్య చర్చల అనంతరం అనేక అంశాల్లో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని ప్రకారం ఫ్రాన్స్‌లో చదివేందుకు భారతీయ విద్యార్థులకు అవకాశాలు మెరుగవ్వనున్నాయి. 2030 నాటికి అక్కడ భారతీయ విద్యార్థుల సంఖ్య 30,000కు పెంచాలని నిర్ణయించారు. ఇప్పుడు అక్కడ చదువుతున్న విద్యార్థుల సంఖ్య 10,000గా ఉంది.

**30 వేలకు పెంచేందుకు నిర్ణయం**

రాబోయే నాలుగేళ్లలో విద్యార్థుల సంఖ్యను మరో 20,000 పెంచాలని భావిస్తున్నారు. దీని ద్వారా మన విద్యార్థులకు సులభంగా ఫ్రెంచ్ యూనివర్సిటీల్లో ఉన్నత చదువులకు అవకాశాలు వస్తాయి. మన విద్యార్థుల కోసం ముంబైలో అకడమిక్ హబ్ కూడా ఏర్పాటు చేస్తుంది ఫ్రాన్స్. అలాగే ఇరు దేశాల డిగ్రీలను రెండు దేశాలు అంగీకరించే అంశంలో కూడా చర్చలు నడుస్తున్నాయి. అలాగే భారతీయులకు ఫ్రాన్స్ ఉచిత వీసా అందిస్తుంది. అలాగే ఫ్రాన్స్ ద్వారా ఇతర దేశాలకు వెళ్లే భారతీయులు కూడా ఫ్రాన్స్‌కు వీసా లేకుండానే ప్రయాణించవచ్చు.

• మిగతా 2లో..




# నేను భారత్‌కు రాలేను..

- బాంబే హైకోర్టుకు స్పష్టంచేసిన విజయ్ మాల్యా
- ఇంగ్లండ్, వేల్స్ కోర్టుల ఆంక్షలు ఉన్నాయని వెల్లడి
- భారత్‌కు రాకుండా విచారణ జరపలేమని స్పష్టం చేసిన ధర్మాసనం



అక్షర పల్లవి బ్యూరో:

పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యా .. తాను భారత్‌కు తిరిగిరాలేనని బాంబే హైకోర్టుకు తెలియజేశారు. తాను బ్రిటన్‌ను దాటి రాకుండా చట్టపరమైన ఆంక్షలు ఉన్నాయని, అందువల్ల తాను భారత్‌కు ఎప్పుడు తిరిగి వస్తాననేది కచ్చితంగా చెప్పలేనని మాల్యా పేర్కొన్నారు. ఈ మేరకు విజయ్ మాల్యా తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్ బాంబే కోర్టులో ఒక స్టేట్‌మెంట్‌ను సబ్మిట్ చేశారు. మాల్యా దగ్గర యాక్టివ్ ఇండియన్ పాస్‌పోర్టు లేదని, అదేవిధంగా దేశం దాటి వెళ్లకుండా ఇంగ్లండ్, వేల్స్ కోర్టుల ఆంక్షలు ఉన్నాయని ఆ సబ్మిషన్‌లో అమిత్ దేశాయ్ పేర్కొన్నారు. బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అనఖాద్‌లతో కూడిన ధర్మాసనం.. గత వారం విజయ్ మాల్యా పిటిషన్‌పై విచారణకు నిరాకరించింది.

• మిగతా 2లో..

# బాల్క సుమన్ అరెస్టు అప్రజాస్వామికం

## బీఆర్ఎస్ నేత హరీశ్ రావు



- కాంగ్రెస్ మార్కు గూండాగిరి
- అధికార, పోలీసు,ధన బలంతో చట్టాలను తుంగలోకి..
- హంగ్ వచ్చిన చోటల్లా ప్రతిపక్ష నాయకుల సంతలా పశువుల్లా బేరం
- లేదంటే కిడ్నాపులకు తెగింపు
- జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ దౌర్జన్యం
- క్యాతనపల్లే కాదు తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్‌ల్లో అడ్డదారిలో పీఠమెక్కిన కాంగ్రెస్

అక్షర పల్లవి బ్యూరో:

క్యాతనపల్లిలో కాంగ్రెస్ అప్రజాస్వామిక, అహంకార చర్యలను అడ్డుకున్నందుకు మాజీ శాసనసభ్యులు, దళిత నాయకుడు బాల్క సుమన్ ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. క్యాతన్ పల్లిలో బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరు చూసి యావత్ తెలంగాణ అసహ్యించుకుంటున్నదని అన్నారు. అధికార బలం, పోలీసు బలం, ధన బలంతో చట్టాలను తుంగలో తొక్కడం కాంగ్రెస్ అరాచక వైఖరికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ మార్కు గూండాగిరి రాజ్యమేలుతున్నది. మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ మురుగు రాజకీయాల వాసన కమ్ముకున్నది. హంగ్ వచ్చిన చోటల్లా ప్రతిపక్ష నాయకులను సంత భేరం చేస్తూ, కిడ్నాపులకు తెగబడుతూ ప్రజా తీర్పును కాలరాస్తున్న తీరుకు నిదర్శనాలు ఎన్నోనని అన్నారు. జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ బీఆర్ఎస్‌కు మద్దతుగా చెయ్యి ఎత్తితే రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని సమాజం కళ్లారా చూసిందని వెల్లడించారు. తమ కళ్ళెదుట ఒక దళిత మహిళా నాయకురాలిపై కాంగ్రెస్ నాయకులు దాడికి తెగబడితే అధికారులు,

• మిగతా 2లో..



# పెండ్లి వేడుకలో రూ.8.5 కోట్ల నోట్ల వర్షం..

- కాదు లక్షలే అంటున్న బంధువులు
- వధూవరులపై చల్లిన బంధువులు, కుటుంబ సభ్యులు
- వేడుకలో పలువురు ఎన్ ఆర్ఐలు

అక్షర పల్లవి బ్యూరో:

పెండ్లి వేడుకల్లో అప్పుడప్పుడూ వధూవరులపై కరెన్సీ నోట్లు చల్లడం చూస్తూనే ఉంటాం. ఆ కరెన్సీ నోట్ల విలువ సాధారణంగా వేలల్లోనే ఉంటుంది. కానీ, ఒక వేడుకలో రూ.8.5 కోట్ల రూపాయలు చల్లారంటూ ప్రచారం మొదలైంది. అయితే, అందులో నిజం లేదని వధూవరుల తరపు కుటుంబ సభ్యులు అంటున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పంజాబ్‌లోని తార్న్ తారన్‌లో ఇటీవల ఒక ఖరీదైన పెళ్లి వేడుక జరిగింది. పెళ్లి అనంతరం సిక్కు జంట సహా బంధువులు నోట్ల వర్షం కురిపించారు. బంధువుల్లో పలువురు ఎన్ఆర్ఐలు కూడా ఉన్నారు.

• మిగతా 2లో..



# బాల్క సుమన్ రెచ్చగొడుతున్నారు

- మంత్రి వివేక్ ఫైర్
- మా మీద రాళ్లు విసిరారు..
- అధికార దుర్వినియోగం చేయలేదు..



2

GENERAL

గురువారం
19.02.2026
హైదరాబాద్

అక్షర పల్లవి

www.pallavinews.com

follow: pallavinews



# పిల్లల సోషల్ మీడియా వాడకంపై మరిన్ని ఆంక్షలు..

- **త్వరలో అమలుచేస్తామన్న ఐటీ మంత్రి**
- **సమాజాంపై దుష్ప్రభావం నుంచి రక్షించేలా నిర్ణయం**
- **18 ఏళ్లలోపు పిల్లలు, యువత వినియోగంపై నియంత్రణ అవసరమని అభిప్రాయం**
- **ప్రస్తుత చట్టాలకు ఆ శక్తి లేదు**
- **చట్టాలను మరింత కఠినతరం చేస్తాం..**



అక్షర పల్లవి బ్యూరో:

పిల్లలు, యువత సోషల్ మీడియా (ఎస్‌ఎం) వాడకంపై త్వరలో మరిన్ని ఆంక్షలు విధించే అవకాశం ఉందని కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. వారికి సోషల్ మీడియా వాడకం మరింత సురక్షితంగా ఉండేలా చేయాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశంపై అశ్విని వైష్ణవ్ ఉధవారం మీడియాతో మాట్లాడారు. యువత ఎస్‌ఎం వాడకం విషయంలో మరింత నియంత్రణ విధించాల్సిన అవసరం ఉందన్నారు. ''వయసు ఆధారంగా యూజర్లపై ఆంక్షలు విధించే అంశంపై సోషల్ మీడియా సంస్థలతో ప్రభుత్వం నిరంతరం చర్చిస్తోంది. ఈ విషయంలో ఏది సరైంతో ఆలోచిస్తున్నాం. డీప్ ఫేక్ వంటి కొత్త టెక్నాలజీలు యువత సహా వినియోగదారులకు ప్రమాదకరంగా మారాయి. వినియోగదారుల్ని, సమాజాన్ని సోషల్ మీడియా దుష్ప్రభావం నుంచి రక్షించేలా చూడాలి. ఎస్‌ఎం సంస్థలు భారతీయ చట్టాలు, రాజ్యాంగ విలువల్ని పాటించాలి. ఎస్‌ఎం విషయంలో దేశంలో ఉన్న ప్రస్తుత చట్టాలు సరిపోవు. చట్టాల్ని మరింత కఠినతరం చేయాలి. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ అయిన నెట్‌ఫ్లిక్స్, యూట్యూబ్, మెటా, ఎక్స్ వంటి సంస్థలు దేశ చట్టాల్ని అనుసరించాలి. ఇప్పటికే డీపీడీపీ యాక్ట్ వంటి చట్టాలు రూపొందించాం. పిల్లలు, యువతకు ఎస్‌ఎం వాడకం నియంత్రించే విషయంలో పార్లమెంట్ కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. సమాజానికి రక్షణ కల్పించే రూల్స్ తేవాలి'' అని అశ్విని వైష్ణవ్ అన్నారు.

సోషల్ మీడియా వినియోగం యువతను పక్కదోవపట్టిస్తోందనే ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. అందులోనూ 18 ఏళ్లలోపు పిల్లలు, యువత వీటిని వాడే విషయంలో నియంత్రణ ఉండాలని తల్లిదండ్రులు, నిపుణులు కోరుతున్నారు. ఈ దిశగానే ప్రభుత్వం చట్టాల్ని మరింత కఠినంగా మార్చబోతున్నట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు.

## పెండ్లి వేడుకలో రూ.8.5 కోట్ల నోట్ల వర్షం..

(మొదటిపేజీ తరువాయి)

వారు కూడా డాలర్లు గాలిలోకి ఎగరేశారు. వధువు, వరుడు, వారి తరపు బంధువులు అంతా కలిసి సంచుల్లో తెచ్చుకున్న కరెన్సీ నోట్లను గాల్లోకి ఎగరేశారు. వధూవరులపై చల్లారు. సంచుల్లోంచి డబ్బులు తీస్తూ చల్లుతూనే ఉన్నారు. దీంతో ఆ వేదికవద్ద నేలపై, స్టేజీపై మొత్తం కరెన్సీ నోట్లే పడి ఉన్నాయి. ఎటు చూసినా నోట్లే. అడుగు వేయడానికి కూడా సందులేనంతగా నోట్లు పడి ఉన్నాయి. వాటి విలువ మొత్తం రూ.8.5 కోట్లు ఉంటుందని, ఇది గ్రాండ్ క్యాష్ పార్టీ అని ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో ఈ అంశం బాగా హైలైట్ అయ్యింది. దీంతో వధూవరుల కుటుంబ సభ్యులు, అక్కడి వేడుక నిర్వాహకులు స్పందించారు. ఆ నోట్ల విలువ రూ.8.5 కోట్లు అంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు. ఇదంతా లక్షల్లోనే ఉండొచ్చన్నారు. ఇంకొందరు మాత్రం ఆ నోట్ల విలువ దాదాపు రూ.4.5 లక్షలు మాత్రమే ఉంటుందని చెబుతున్నారు. వరుడి సోదరుడు మాట్లాడుతూ తమ కుటుంబం అమెరికాలో ట్రక్కుల వ్యాపారం చేస్తుంటుందని, ఈ పెళ్లి ఫిబ్రవరి 14న జరిగిందన్నాడు. రూ.4.5 లక్షలు మాత్రమే చల్లామని చెప్పాడు. మరోవైపు అక్కడ డీజే ఏర్పాటు చేసిన వారు కూడా ఇదే చెబుతున్నారు. నిజంగా రూ.8.5 కోట్లు అంటూ జరుగుతున్న ప్రచారంపై తమకు అవగాహన లేదన్నారు.



## మహిళ చెస్ట్‌పై తాకడం, దుస్తులు లాగడం అత్యాచారమే..

- **సుప్రీంకోర్టు స్పష్టీకరణ**

**అక్షర పల్లవి బ్యూరో:** మహిళ ఒంటిపైనున్న దుస్తులను లాగటం, ఆమె చెస్ట్‌పై తాకడం అత్యాచారమే అవుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మహిళ దుస్తులు లాగడం, చెస్ట్‌పై తాకడం అత్యాచారం కిందకు రాదంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు తీవ్ర దుమారం రేపింది. దాంతో ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని విచారణ జరిపింది. నిందితులకు అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది. కాగా, 2021 నవంబర్‌లో ఉత్తరప్రదేశ్‌లోని కస్‌గంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల (ఘటన జరిగే నాటికి) కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి వస్తుండగా.. అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వారిని సమీపించి బాలికను ఇంటి దగ్గర దింపుతామని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లారు. మార్గమధ్యలో ఆమెను ఓ కల్వర్టు కిందకు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆమెను అసభ్యంగా తాకారు. దుస్తులు లాగారు. దాంతో బాలిక అరుపులు విని చుట్టుపక్కల వాళ్లు అక్కడికి రావడంతో నిందితులు పరారయ్యారు. బాలిక ద్వారా విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన అలహాబాద్ హైకోర్టు.. మహిళ చెస్ట్‌పై తాకినంత మాత్రాన, దుస్తులు పట్టుకొని లాగినంత మాత్రాన దాన్ని అత్యాచార నేరంగా పరిగణించలేమంటూ కేసును కొట్టివేసింది. ఈ తీర్పుపై తీవ్ర విమర్శలు వచ్చాయి.

# బాల్క సుమన్ రెచ్చగొడుతున్నారు

- **మంత్రి వివేక్ ఫైర్**
- **మా మీద రాళ్లు విసిరారు..**
- **అధికార దుర్వినియోగం చేయలేదు..**



అక్షర పల్లవి బ్యూరో:

బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ తీరుపై తెలంగాణ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమన్ తమపై దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. ఇది ఏం పద్ధతని.. ఈ విషయంలో బాల్క సుమన్‌ని హరీశ్‌రావు సమర్థిస్తారా అని ప్రశ్నించారు. బుధవారం క్యాతనపల్లిలో మీడియాతో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. క్యాతనపల్లెలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. సుమన్ దౌర్జన్యం అందరూ చూశారన్నారు. సుమన్ ఆరోపణలన్నీ అబద్ధాలేనని మండిపడ్డారు. ఆయన రెచ్చగొట్టి డ్రామాలు చేస్తున్నారని ఆగ్రహించారు.

**బాల్కసుమన్ మా మీద రాళ్లు విసిరారు..**

మొదటిరోజు కోరం లేకపోవడంతో క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికని వాయిదా వేశామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రెండోరోజు బయటి వాళ్లు వచ్చి గొడవ చేశారని చెప్పుకొచ్చారు. అనవసర గొడవ కారణంగా రెండోరోజు వాయిదా పడిందని అన్నారు. ఎన్నిక ప్రాసెస్‌ను తాము అడ్డుకోలేదని స్పష్టం చేశారు. బాల్కసుమన్ తమ మీద రాళ్లు విసిరారని, దాడి చేశారని ఆరోపణలు చేశారు. రెండురోజులుగా సుమన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో చెన్నూరు, క్యాతనపల్లెలో సరిగా ఎన్నికలు జరగలేదని, గుండాయిజంతో మున్సిపల్ ఎన్నికలు ఏకగ్రీవం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అధికార దుర్వినియోగం చేశారని విమర్శించారు.

**అధికార దుర్వినియోగం చేయలేదు..**

బీఆర్ఎస్ నేతలు క్యాంపు పెట్టుకుంటే ఎక్కడైనా తాము గొడవ చేశామా అని మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రశ్నల వర్షం కురిపించారు. తాము ఎలాంటి అధికార దుర్వినియోగం చేయలేదని తేల్చిచెప్పారు. మంత్రి, ఎంపీ కార్లపై రాళ్లు విసరడం సరైనదైనా అని నిలదీశారు. తమపై దాడిని ఖండిస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఇంకా అధికారంలో ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోయినా బాధలో బాల్క సుమన్ తమపై ఫ్రస్టేషన్ చూపుతున్నారని ఫైర్ అయ్యారు. హరీశ్‌రావుకు ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే సుమన్ తమపై చేసిన దాడిని ఖండించాలని అన్నారు. తాము చెన్నూరులో ఏరోజు బీఆర్ఎస్‌పై దాడి చేయలేదని... ఎవరినీ అరెస్ట్ చేయలేదని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

## నేను భారత్‌కు రాలేను..

(మొదటిపేజీ తరువాయి)

తనను పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ మాల్యా దాఖలు చేసిన పిటిషన్‌పై.. అతను భారత్‌కు రాకుండా విచారణ జరపలేమని స్పష్టం చేసింది. మాల్యాకు భారత్‌కు తిరిగొచ్చే ఉద్దేశం ఉందా.. లేదా..? అని ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో విజయ్ మాల్యా తన తరఫు న్యాయవాది ద్వారా బాంబే హైకోర్టులో తాజా స్టేట్‌మెంట్‌ను సబ్మిట్ చేశారు. మాల్యా పిటిషన్ విచారణ జరిపేందుకు ఆయన ప్రత్యక్షంగా కోర్టుకు హాజరు కావాల్సిన అవసరం లేదని దేశాయ్ వాదించారు. కాగా మాల్యా 2016 మార్చి నుంచి యూకేలో ఉంటున్నారు. లోన్‌ల ఎగవేత, మనిలాండరింగ్ తదితర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనను 2019లో పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించారు.



# కనిపించిన నెలవంక..

- **నేటి నుంచే రంజాన్ ఉపవాస దీక్షలు**
- **మసీదుల్లో మోగిన సైరన్**

అక్షర పల్లవి బ్యూరో:

బుధవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం ప్రారంభమైంది. సాయంత్రం వేళలో నెలవంక కనిపించినట్లు రుయాతే హిలాల్ హైదరాబాద్ (దక్కన్) కమిటీ వెల్లడించింది. దీంతో మసీదుల్లో సైరన్లను మోగించారు. ఒకరికొకరు చాంద్ ముబారక్ (నెలవంక దర్శనం) శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇషా నమాజి తర్వాత ప్రత్యేక తరబీహ్ నమాజీలు ప్రారంభం కావడంతో ముస్లీంల ఇళ్లలో రంజాన్ సందడి మొదలైంది.

**నేటి నుంచే రంజాన్ దీక్షలు..**

వారం సహార్తో ఉపవాసాలు (రోజు) ప్రారంభమయ్యాయి. రంజాన్ మాసం 30వ రోజున షవ్వాల్ మాసం నెలవంకను చూసి తెల్లవారాక ఈద్ ఉల్ ఫిత్ రంజాన్ పండుగను జరుపుకోనున్నారు. ముస్లిం సోదరులలో మొదలైన సందడి గురువారం ఉదయం నుండి రోజా ఉపవాస దీక్ష మొదలుకానున్న నేపథ్యంలో రేపు ఉదయం కోసం కావాల్సిన సరుకులను, పాలను, పండ్లను ఇతర సరుకులను సమకూర్చే పనులు నిమగ్నమై ఉన్నారు.

**నాల్గవ మూలస్తంభం ఉపవాసం (రోజా)**

ఇస్లాం నాల్గవ మూల స్తంభం ఉపవాసం. ఉపవాసాన్ని అరబీబాష ఇస్లాం దర్శశాస్త్ర పరిభాషలో సామ్ అంటారు. ఉపవాసం అంటే అల్లాహ్ ప్రసన్నత కోసం అల్లాహ్ ఆరాధన ఉద్దేశంతో ఉషోదయం నుంచి సూర్యాస్తమయం వరకు అన్నపానీయాలకు దూరంగా ఉండడంతో పాటు ఉపవాసానికి భంగపరుచు కార్యాలన్నింటికీ విడనాడడం. ఉపవాసాలను ముస్లీంలకు ఫర్జ్ (విధి)గా నిర్ణయించబడింది. ధర్మపరమైన కారణాలు లేకుండా ఉపవాసం పాటించనట్లయితే అతను ఫాసిక్ దురాచారి అవుతాడని హదీస్ చెబుతోంది.

**రంజాన్ సహెరి... ఇఫ్తార్**

ఉపవాస సంకల్పంతో ఉషోదయానికి ముందు తెలవారుజామున ఏదైనా అల్పాహారం తినడం, తాగడాన్ని సహెరి అంటారు. సహెరి భుజించడం ప్రవక్త సంప్రదాయం. సూర్యుడు అస్తమించిన తర్వాత ఉపవాసం విరమించడాన్ని ఇఫ్తార్ అంటారు. సూర్యుడు అస్తమించినట్లు తెలిస్తే ఉపవాసాన్ని వెంటనే విరమించాలి. ఇస్లాం ధర్మశాస్త్రంలో ఉపవాసం (రోజ) పగలు మాత్రమే. ఇఫ్తార్ విందు ఇచ్చేవారికి అల్లాహ్ ఎంతో పుణ్యఫలాన్ని ప్రసాదిస్తాడని ప్రవక్త తెలిపారు.

**మతసామరస్యానికి ప్రతీక**

రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతికగా నిలుస్తాయి. రాజరికపు వ్యవస్థ నుంచి నేటి ప్రజాస్వామ్య పాలనలో ఇఫ్తార్విందులకు ప్రాధాన్యం ఉంది. సోదరభావం పెంపొంది.. ఐకమత్యంగా జీవించడానికి దోహదపడుతున్నాయి.



# బాల్క సుమన్ అరెస్టు అప్రజాస్వామికం

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు కళ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదని అన్నారు. ఒక్క క్యాతనపల్లే కాదు తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతి చోటా ప్రజా తీర్పును గౌరవించకుండా చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో భూములను కబ్జా చేసినట్లే, రాజకీయ పీఠాలను కూడా కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. బాల్క సుమన్ ను భేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామిక వాతావరణంలో క్యాతన్ పల్లి ఎన్నిక జరిగేలా బాధ్యత వహించాలని ఈసీని డిమాండ్ చేశారు.

**క్యాతన్‌పల్లిలో బాల్క సుమన్ అరెస్ట్**

మున్సిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలకు పాల్పడ్డ కాంగ్రెస్ నాయకులు అదే పంథాను ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో మెజారిటీ లేకపోయినా బెదిరింపులు, దాడులకు పాల్పడుతూ కైవసం చేసుకుంటున్నారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి లో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ ఎన్నిక జరుగకుండా అడుగడుగునా పోలీసుల సహకారంతో అడ్డుకుంటు న్నారు. కాంగ్రెస్ దౌర్జన్యాలను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు , మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. గత రెండు రోజులుగా బాల్క సుమన్ ఇంటిని ముట్టడించిన పోలీసులు ఇవాళ అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీసులపై దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలతో బాల్కసుమన్‌కు నోటీసులు అందజేసి అరెస్టు చేశారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీని ఎట్లైనా చేజిక్కించుకోవాలనే కుట్రతో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతున్నదని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు.

తమపై కాంగ్రెస్ నాయకులు రాళ్ళు రువ్వడమే కాకుండా పోలీసులు తమపై లాఠీచార్జ్ చేసి, మళ్లీ కేసులు కూడా తమ మీదే పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగ్గులేకుండా కొంత మంది పోలీసులు మంత్రి వివేక్ కు ఊడిగం చేస్తున్నారని, ఈ అక్రమ కేసులకు, బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు.

## విద్యార్థులకు ఫ్రాన్స్ రెడ్ కార్పెట్

(మొదటిపేజీ తరువాయి)

అయితే, దీన్ని మొదటి ఆరు నెలలు పైలట్ ప్రాజెక్ట్ కింద అమలు చేస్తారు. ఆ తర్వాత సమీక్షించి పూర్తిస్థాయిలో అమలు చేయడంపై నిర్ణయం తీసుకుంటారు. ఇరు దేశాల మధ్య 21 అంశాల్లో కీలక ఒప్పందాలు జరిగాయి.

**రూ.3.25 లక్షల కోట్లతో రఫేల్ కొనుగోలు**

సైన్స్ అండ్ టెక్నాలజీ, ఏఐ, హెల్త్‌కేర్, డెవలప్‌మెంట్, కల్చరల్, రక్షణ, ఎడ్యుకేషన్, ట్రేడింగ్, డిజిటల్ పేమెంట్స్, అంతర్జాతీయ దౌత్య సేవలు, సహజ వనరులు వంటి అంశాల్లో ఒప్పందాలు కుదిరాయి. ఇండియా - ఫ్రాన్స్ మధ్య 114 రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకు ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. రూ.3.25 లక్షలతో ఫ్రాన్స్‌కు చెందిన రాఫెల్ యుద్ధ విమానాలను భారత్ కొనుగోలు చేయనుంది. ఇప్పటికే మన దగ్గర 36 రాఫెల్ విమానాలున్నాయి. ఇక ఈ డీల్ భారత రక్షణ చరిత్రలోనే అతిపెద్దది.

**ప్రధాని మోదీతో సుందర్ పిచాయ్ భేటీ..**

సాంకేతిక ప్రపంచంలో భారత్ తన ముద్ర వేస్తోంది. ఇందులో భాగంగా.. గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ బుధవారం న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ప్రధాని మోదీసుందర్ పిచాయ్ మధ్య జరిగిన ఈ సమావేశం ప్రధానంగా కృత్రిక మేధ(ఏఐ), డిజిటల్ మౌలిక సదుపాయాల చుట్టూ సాగినట్లు సమాచారం. భారత్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు చేరుకున్నారు. కాగా, సుందర్ పిచాయ్ ఫిబ్రవరి 20న శిఖరాగ్ర సమావేశంలో కీలక ప్రసంగం చేయనున్నారు.



## జర్నలిస్టు మహేష్‌కు పరామర్శ

అక్షరపల్లవి, దుబ్బాక:

జర్నలిస్ట్ మహేష్ ను దుబ్బాక జర్నలిస్టు అసోసియేషన్‌లో కాలువ లింగం ,రవీందర్ , బండ నర్సింలు, కర్ణాకర్, రాజు, బండారు రాజులు పరామర్శించారు. బుధవారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామానికి చెందిన మహేష్ తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన వారి కుటుంబాన్ని పరామర్శించారు. మహేష్ తండ్రి గంగయ్య మృతి బాధాకరమన్నారు. ఆయన వెంట భాస్కర్ రెడ్డి, అహోబిలం వెంకటేశం, ఇతర నరసింహులు ,రాజు, శ్రీనివాస్, మైపాల్, పాటు తదితరులు పాల్గొన్నారు.

గురువారం
19.02.2026
హైదరాబాద్

అక్షర పల్లవి

www.pallavinews.com

follow: pallavinews

# శివాజీ జయంతి ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి

- ర్యాలీలో డీజే లకు అనుమతి లేదు
- జిల్లావ్యాప్తంగా అమలుల్లోకి 30 పోలీస్ యాక్ట్
- ర్యాలీలలో భయభ్రాంతులకు గురి చేసేలా తల్వార్లను కత్తులను ప్రదర్శించొద్దు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**అక్షర పల్లవి ఆదిలాబాద్:** జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్న సందర్భంగా ఎలాంటి ర్యాలీలకైనా సభలకైనా ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. శివాజీ జయంతి సందర్భంగా జిల్లావ్యాప్తంగా జరిగే ర్యాలీలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతులను పొందాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా బైక్ ర్యాలీలు అనుమతులు లేకుండా చేయరాదని సూచించారు. పట్టణంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి, ముందస్తు చర్యలు చేపట్టడానికి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. ముఖ్యంగా ర్యాలీలలో డీజేలకు అనుమతి లేదని తెలిపారు. శబ్ద కాలుష్యం కలగకుండా అధిక శబ్దం వల్ల ప్రమాదాలు సంభవించకుండా డీజే లు నిర్వహించరాదన్నారు. అదేవిధంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా తల్వార్లతో, కత్తులతో ప్రదర్శనలు చేయరాదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కత్తులతో తలవార్లతో సోషల్ మీడియా నందు పోస్టులు పెడుతూ వాట్సఅప్ నందు స్టేటస్ గా ఉంచుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చర్యలు తప్పవన్నారు. ర్యాలీలలో రంగురంగుల పేపర్లు వచ్చే యంత్రాలకు, హోలీ రంగులకు అనుమతులు లేవని తెలిపారు. అనుమతులు తీసుకొని ర్యాలీలు నిర్వహించే మార్గంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టడానికి ముందస్తు అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. ర్యాలీలలో ఇతర మతాలను కించపరిచేలా స్లోగన్లు చేయడం చట్టరీత్యా నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు.



## తెలంగాణ.. నెట్ జీరో స్టేట్

- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ గా విభజన
- క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్ సీఎం రేవంత్ రెడ్డి

**అక్షర పల్లవి బ్యూరో:** గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు, నెట్ జీరో స్టేట్గా ఉందని ఆయన వెల్లడించారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన క్లైమెట్ వీక్' సదస్సులో ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కీలక ప్రసంగం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సహిస్తు న్నట్లు చెప్పారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్ సెట్లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వెల్లడించారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతు లపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామ న్నారు.

**దేశంలోనే తొలి నగరంగా హైదరాబాద్..**

హైదరాబాద్ ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్ద డమే తమ లక్ష్యమని సీఎం పున రుద్ఘాటించారు. పట్టణభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్ ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందన్నారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు.

# ధరణిపై విచారణలో కొత్త విషయాలు

- తీగలాగితే డొంక కదిలినట్లుగా వ్యవహారం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ప్రజల భూముల విషయంలో రాజీ లేదు..



**అక్షర పల్లవి బ్యూరో:** తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించాల్సిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలను కొల్లగొట్టిన ఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాంతికరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని, వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని అన్నారు. బుధవారం హైదరాబాద్ సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీలో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని, అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ను రూపొందించారని విచారణలో తేలిందన్నారు. అలాగే భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమా చారం లభించకుండా లాగిన్లు డిలీట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండాల్సిన ఆ వివరాలు లేకుండాపోయాయని విచారణలో ప్రాథమి కంగా ఉన్నతస్థాయి కమిటీ గుర్తించిందని తెలిపారు.

**ప్రజల భూముల విషయంలో రాజీ లేదు..**

ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వ హించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేశ్ కుమార్, సీఎంఆర్వో మందా మకరంద్, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ. హనుమంత్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు స్టాంప్స్, రిజిస్ట్రేషన్ డిఐజీ సుభాష్, ఎస్టీ ఎస్పీ సింధు శర్మ, సైబర్ క్రైమ్ డీఎస్పీ సంపత్, హోంశాఖ సలహాదారు పి.శరత్కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వార్డు సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

- 18 వ వార్డు కౌన్సిలర్ సరస్వతి నరేందర్

**అక్షర పల్లవి, దుబ్బాక:** వార్డ్ లో ఉన్న సమస్యల పరిష్కారమే ద్వేయంగా పని చేస్తానని, ప్రజా సమస్యలే నా సమస్యగా అనుకొని పనిచేస్తానని దుబ్బాక మున్సిపల్ 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్ లు అన్నారు. బుధవారం మాట్లాడుతూ... వార్డులోని కొన్ని నెలలుగా డ్రైనేజ్ సమస్యను దగ్గరుండి పరిష్కరించారు. వార్డులోని ఓటర్లు ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు లో ఏ సమస్య అయినా చెప్పగానే పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఆమె అన్నారు. 18 వ వార్డు నాడు అభివృద్ధిలో కొంటుపడిందని... నేడు వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. ఏ రాత్రి అయినా ఫోన్ చేయగానే స్పందిస్తానని ఆమె తెలిపారు. వాడు ప్రజా సమస్యల ద్యేయంగా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. సమస్యలు ఉంటే చెప్పిన వెంటనే పరిష్కారం దిశగా కృషి చేస్తానని ఆమె అన్నారు.

# శాఖల 'పంచాయతీ'

- తిమ్మాపూర్ లో వినూత్న ప్రయోగం

అక్షర పల్లవి దుబ్బాక:



సిద్ది పేట జిల్లా దుబ్బాక మండలం లోని తిమ్మాపూర్ గ్రామంలో పాలనకు కొత్త అర్థం సృష్టిస్తూ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ వినూత్న విధానాన్ని అమలు చేస్తు న్నారు. గ్రామ పాలకవర్గం అంటే సర్పంచ్ ఒక్కడే కాదనీ, వార్డు సభ్యులందరూ సమాన బాధ్యతతో పని చేయాలన్న దృక్పథంతో వా రికి శాఖల వారీగా బాధ్యతలు కేటాయించిన గ్రామ సభలో 'మంత్రులుగా' ప్రమాణ స్వీకారం చేయించారు. ఇప్పటి వరకు గ్రామాల్లో ఐక్యత లేకపోవడం, పరస్పర ఆరోపణల వల్ల అభివృద్ధి కుంటుపడిన సందర్భాలను గమనించిన సర్పంచ్, వార్డు సభ్యులు తమ తమ వార్డులకే పరిమితం కాకుండా గ్రామమంత టికీ సేవలందించేలా ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రతి సభ్యుడికి ఒక ప్రభుత్వ శాఖ తర హాలో బాధ్యతలు అప్పగించి రోజువారీ ప ర్యవేక్షణతో ప్రజలకు మెరుగైన సేవలు అం దించడమే లక్ష్యంగా "గ్రామ మంత్రివర్గం' ఏ ర్పాటైంది. ఈ కార్యక్రమంతో పాలకవర్గంలో ఉత్సాహం పెరిగిందని, బాధ్యత భావం మరింత బలపడిందని గ్రామస్తులు చెబుతు న్నారు. ప్రజల భాగస్వామ్యం, అధికారుల సహకారం, ప్రజాప్రతినిధుల తోడ్పాటు తో తిమ్మాపూర్ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని గ్రామం గుమ్మాల వరకు తీసుకెళ్లే ఈ 'మం త్రి వర్గ విధానం తిమ్మాపూర్ ని అభివృద్ధి బాటలో ముందుకు నడిపిస్తుందన్న ఆశా భావం వ్యక్తమవుతోంది.



## 2028 నాటికి 3వ ఆర్థిక వ్యవస్థ భారత్

- కేంద్ర మంత్రి పియూష్ గోయల్

అక్షర పల్లవి బ్యూరో:

2027 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. 2047 నాటికి దేశాన్ని 3035 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థను నిర్మించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముంబైలో జరిగిన గ్లోబల్ ఎకనామిక్ కోఆపరేషన్ (జీఈసీ) సమ్మిట్లో మాట్లాడిన కేంద్ర మంత్రి.. భారత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలతో పటిష్టమైన భాగస్వామ్యాలు, వాణిజ్య సంబంధాల విషయంలో సమర్థవంతంగా పని చేస్తోంది. ఇతర దేశాల నుంచి నమ్మకాన్ని పొందుతున్నామని, ప్రపంచ అవసరాల ఆధారంగా దేశ వాణిజ్య, పెట్టుబడులను ప్లాన్ చేస్తున్నట్టు గోయల్ తెలిపారు. గత నాలుగేళ్లలో ప్రభుత్వం తొమ్మిది వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసింది. ఈ ఒప్పందాలు నమ్మకం, పరస్పర ప్రయోజనంపై ఆధారపడి ఉన్నాయి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు భవిష్యత్ వృద్ధి కోసం ఉద్దేశించినవి, ఇతర దేశాలు భారత అభివృద్ధిలో భాగం కావడానికి అవకాశం ఇస్తాయని ఆయన వివరించారు. భారత ప్రభుత్వం రెండు ప్రధాన సూత్రాల ఆధారంగా వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసిందని ఆయన అన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడల్లో ఆదిలాబాద్ చిన్నారుల ప్రభంజనం

- అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అక్షర పల్లవి ఆదిలాబాద్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఆటల పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి, ఓవరాల్ ఛాంపియన్షిప్ను కైవసం చేసుకోవడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఈ నెల 17న జరిగిన ఈ పోటీల కోసం జిల్లా నుంచి 26 మంది విద్యార్థులు హైదరాబాద్కు వెళ్లగా, వారు పాల్గొన్న దాదాపు అన్ని విభాగాల్లోనూ సత్తా చాటారు. ఈ నెల 16వ తేదీన జిల్లా కలెక్టర్ స్వయంగా జెండా ఊపి ప్రత్యేక బస్సులో ఈ క్రీడాకారులను హైదరాబాద్కు పంపించిన విషయం తెలిసిందే. మన జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని కలెక్టర్ గారు ఆకాంక్షించగా, దానికి తగ్గట్టుగానే విద్యార్థులు క్రమశిక్షణతో ఆడి విజేతలుగా నిలిచారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వివిధ క్రీడా విభాగాల్లో ఆదిలాబాద్ విద్యార్థులు పట్టుదలతో పోరాడి ఏకంగా 35 బహుమతులను తమ ఖాతాలో వేసుకున్నారు. అత్యధిక పాయింట్లతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచి, జిల్లా కీర్తిని రాష్ట్ర రాజధానిలో చాటారు. ఈ విజయం పట్ల జిల్లా కలెక్టర్ ఉష్కం తిరుపతి, బోధన సిబ్బంది రాజన్న, పుష్పవాణి, అశోక్, విద్యార్థులకు అభినందనలు తెలియజేయగా, ప్రత్యేక పాఠశాలల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తూముకుంటలో అక్రమ నిర్మాణాలు

## భారీ ఎత్తున కట్టడాలు చేపడుతున్న బడాబాబులు

- 'మాములు'గా తీసుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- కలెక్టరేట్ కు కూతవేటు దూరంలో తతంగం
- అయినా అంతా షరామామూలే..
- మున్సిపాలిటీలో అక్రమాలకు బ్రేకులు
- జీహెచ్ఎంసీలో మాత్రం పరుగులు

అక్షర పల్లవి శామీర్ పేట:






కీసర జీహెచ్ఎం పరిధిలోని తూముకుంటలో కొద్ది రోజులు అక్రమ నిర్మాణాలు జాతర సాగుతోంది!. బడాబాబులు యధేచ్ఛగా ఇష్టారీతిన నిర్మాణాలు చేపడుతూ నిబంధనలను పాతర పెడుతున్నారు. మేడ్చల్ కలెక్టరేట్ కు కూతవేటు దూరంలోనే ఈ ప్రక్రియ అంతా సాగుతోంది. అయినా.. ఎవరూ అటు వైపు కన్నెత్తి చూడరు. పట్టించుకునే వారు లేక అక్రమ నిర్మాణదారులది ఆడింది ఆట పాడిందే పాటగా దందా నడుస్తోంది. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్కు కూతవేటు దూరంలో భారీగా అక్రమ షెడ్లల నిర్మాణాలు జరుగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు ఆరోపించారు. గతం లో తూముకుంట మున్సిపాలిటీ గా ఉన్నప్పుడు సంబంధిత అధికారులు కొన్ని అక్రమ నిర్మాణాలను గుర్తించి ఫోటోలకు ఫోజులు ఇచ్చి వాటిని సీజ్ చేసి పత్రికల్లో హడావిడి చేశారు. సీజ్ చేసిన అక్రమ షెడ్ల నిర్మాణాలు కొన్ని రోజులుగా పనులు నిలిపివేసి జిహెచ్ఎంసి అయినక మళ్లీ నిర్మాణాలు చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోక పోవడంతో అసలు తూముకుంటలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారా లేరా అని స్థానికులు మండిపడుతున్నారు. అక్రమార్కులకు వంత పాడుతూ.. ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి తూముకుంటలో గత కొద్దిరోజులు జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సీజ్ చేసిన బిల్డింగులు మళ్లీ పునరావృతం అవుతున్న నిర్మాణాలపై వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యార్థులను తరలించే ఆటోలలో విస్తృత తనిఖీ

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

అక్షర పల్లవి మద్నూర్:



కామారెడ్డి జిల్లాలో ఆటో రిక్షాలో ఇతర వాహనాలలో ప్రయాణించే విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆటో రిక్షాలు, మినీ క్యాబ్ లపై బుధవారం విస్తృ త తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా మద్నూర్ లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలు సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ ఉదయ్ కుమార్, మహమ్మద్ రఫీ సీజ్ చేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితంగా ప్రయాణిస్తున్నారా అనే విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రహదారి భద్రత నియమాలను పాటించేలా రవాణా శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# వారణాసి నా కెరీర్ మలుపు తిప్పే సినిమా..

ఇప్పుడు ప్రపంచ సినిమా అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారీ భారతీయ సినిమా ఏదన్నా ఉంది అంటే అది డెఫినెట్ గా సూపర్ స్టార్ మహేష్ బాబు అలాగే దర్శక దిగ్గజం ఎస్ ఎస్ రాజమౌళి కలయికలో చేస్తున్న సెన్సేషనల్ ప్రాజెక్ట్ "వారణాసి" అనే చెప్పాలి. ఎన్నో అంచనాలు సెట్ చేసుకున్న ఈ చిత్రంలో ఇండియన్ సినిమా నుంచి కెరీర్ స్టార్ట్ చేసి హాలీవుడ్ లో సెటిల్ అయ్యిన స్టార్ నటి ప్రియాంక చోప్రా జోనస్ నటిస్తున్న సంగతి తెలిసిందే. మరి ఆమె ఈ చిత్రంపై చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ప్రియాంక చోప్రా నటించిన లేటెస్ట్ హాలీవుడ్ చిత్రం 'ది బ్లఫ్' అనే సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కి రాబోతుంది. అయితే ఈ ఒరిజినల్ చిత్రం స్పెషల్ ప్రీమియర్స్ లో ఆమె ఈ కామెంట్స్ చేయడం చేయడం జరిగింది. పాపులర్ ఏ రేటెడ్ సిరీస్ ది బాయ్స్ నటుడు కార్ల్ అర్బన్ అలాగే ప్రియాంకా చోప్రా నటించిన 'ది బ్లఫ్' అనే యాక్షన్ చిత్రం పాన్ వరల్డ్ భాషల్లో ఈ ఫిబ్రవరి 27 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో అందుబాటులోకి తీసుకురాబోతుంది. ఫ్రాంక్ ఈ ఫ్లవర్స్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలుగులో కూడా స్ట్రీమింగ్ కి రానుంది.

"This newspaper is published by SAMPATH GANGA from 94, 7TH FLOOR MINERVA COMPLEX, SD ROAD SECUNDERBAD, HYDERABAD, TELANGANA - 500003 on behalf of PALLAVI MEDIA PRIVATE LIMITED, edited by SAMPATH GANGA and printed by LAXMI NARAYANA KARNATI at RATNA GRAPHICS, 2-3-703/7, TIRUMALA NAGAR COLONY, AMBERPET, POLICE LINE, HYDERABAD, TELANGANA - 500013 ." PRGI NO: TGTEL/25/A0679. Email: epaper.pallavinews@gmail.com , Cell: 9010109334.